andhrajyothy.com మంగళవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 34.6, కనిష్ఠం 24.9

ఆంధ్రజ్యోతి

నిజామాబాద్ జిల్లా వార్తలు

3 బుధవారం 6 నవంబరు 2024





కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్

కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

● అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్


భీమ్‌గల్‌రూరల్, నవంబరు5 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా పూర్తి సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని బడాభీమ్‌గల్, చేంగల్, బాబాపూర్, పల్లికొండ, తదితర గ్రామాలలో సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ పరిశీలించారు. రైతుల నుంచి ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం నిల్వల వివరాలను, కేంద్రాల నిర్వాహకులకు అడిగితెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారుల పరస్పర సమన్వయంతో పని చేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిస్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్‌మిల్లులకు పంపించాలని మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంటనే జరిగేలా పర్యవేక్షించాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట డీఆర్‌వో సాయాగౌడ్, తహసీల్దార్ షబ్బీర్, ఐకెపీ ఏపీఎం రవీందర్, సెర్ప్ అధికారులు కుంట శ్రీనివాస్, పురస్తు నరేష్, గడాల రఘుపతి, సాయిలు, అగ్రికల్చర్ ఏవో సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

● ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్

డిచ్‌పల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి లబ్ధి పొందాలని, దళారులకు విక్రయించి నష్ట పోవద్దని ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని కమలపూర్, మిట్టపల్లి, ధాన్యం కొనుగోలు కేంద్రాలను డైరెక్టర్ రాజేశ్వర్, విండో చైర్మన్ రాంచందర్ గౌడ్‌తో కలిసి బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్ పరిశీలించారు. అనంతరం రైతులతో తారచంద్ నాయక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు రూ.500 బోనస్ తప్పక ఇస్తామని, సన్నరకం వడ్లను కొనుగోలు చేసే ముందు సహకార సంఘాల సిబ్బంది తేమ 14నుంచి 15శాతం ఉండేలా చూసుకోవాలన్నారు. కోడు ఉన్న గన్నీ బస్తాలనే రైస్ మిల్లులు ధాన్యంకు అంగీకరిస్తాయని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలా కాకుండా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రాజును చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. ఇందులో రాంపూర్ సొసైటీ డైరెక్టర్ గంగారం, సూపర్‌వైజర్ సురేశ్, రాజు, రైతులు పాల్గొన్నారు.

నేటి నుంచి సమగ్ర సర్వే



- జిల్లాలో 3245 ఎన్యూమరేషన్ బ్లాక్‌ల ఏర్పాటు
- 3343 మంది ఎన్యూమరేటర్ల నియామకం
- సర్వే పర్యవేక్షణకు 370 మంది సూపర్‌వైజర్లు
- ప్రతీ మండలానికి ఒక నోడల్ అధికారి ఆధ్వర్యంలో సర్వే పర్యవేక్షణ
- జిల్లాలో పదిహేను రోజుల పాటు కొనసాగనున్న సర్వే

నిజామాబాద్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో ఇంటింటి కుటుంబ సర్వే బుధవారం నుంచి మొదలు కానుంది. సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను చేశారు. జిల్లాలోని గ్రామాలు, మున్సిపాలిటీలను బ్లాక్‌లుగా విభజించారు. ఆ బ్లాక్‌ల ఆధారంగా సర్వేను నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే సిబ్బందికి సర్వేపై శిక్షణ ఇచ్చిన అధికారులు ప్రతీ కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరించనున్నారు. ఉద్యోగులు ఉదయం పూట తమకు కేటాయించిన బ్లాక్‌లలో వివరాలను సేకరించనుండగా ఉపాధ్యాయులు మధ్యాహ్నం నుంచి సర్వే చేపట్టే విధంగా విధులను కేటాయించారు. సర్వేలో భాగంగా ప్రతీరోజు కేటాయించిన బ్లాక్‌లో పర్యటించడంతో పాటు 15 రోజుల్లోపు సర్వేను పూర్తి చేసే విధంగా ఏర్పాట్లు చేశారు. ప్రతీరోజు పది కుటుంబాల వివరాలను సేకరించే విధంగా ఎన్యూమరేటర్లకు విధులను కేటాయింపులను చేశారు. ఈ సర్వే పూర్తిస్థాయిలో నిర్వహించేందుకు సూపర్‌వైజర్లను మండల నోడల్ అధికారులను నియమించారు. సర్వే కోసం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్‌ను నోడల్ అధికారిగా నియామకం చేసి పూర్తిస్థాయిలో వివరాలను సేకరించేందుకు ఏర్పాట్లు చేశారు.

జిల్లాలో 15 రోజులపాటు కొనసాగనున్న సర్వే..

జిల్లాలో 15 రోజుల్లో సర్వేను పూర్తి చేసే విధంగా ఏర్పాట్లను చేశారు. జిల్లాలోని 545 గ్రామ పంచాయతీలు, నిజామాబాద్ నగర కార్పొరేషన్, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల పరిధిలో ఈ సర్వేను చేపట్టనున్నారు. సర్వేలో భాగంగా జిల్లాలో 2011 జనాభా లెక్కలను అనుసరించి ఈ సర్వేను చేపడుతున్నారు. ఆ జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో మొత్తం 15లక్షల 77వేల 108 మంది ఉన్నారు. వీరిలో పురుషులు 7లక్షల 71వేల 449 మంది ఉండగా స్త్రీలు 8లక్షల 5వేల 659 మంది ఉన్నారు. జిల్లాలో అధికారుల లెక్కల ప్రకారం మొత్తం 3లక్షల 69వేల 031 ఇండ్లు ఉన్నాయి. వీటితో పాటు కొత్తగా వచ్చిన ఇండ్లను కూడా వీటిలో చేర్చారు. ఈ సర్వే కోసం జిల్లాలోని ఇండ్లను కలిపి మొత్తం 3245 ఎన్యూమరేషన్ బ్లాక్స్‌గా విభజించారు. ఈ బ్లాక్‌ల వారిగా ఉన్న ఇండ్లల్లో వివరాలను సేకరించనున్నారు. ఈ బ్లాక్‌లలో వివరాలను సేకరించేందుకు 3343 మంది ఎన్యూమరేటర్లను నియమించారు. వీరిలో ఉపాధ్యాయులతో పాటు పలు శాఖల ఉద్యోగులు ఉన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాట్‌కు అనుగుణంగా 74 అంశాలలో వీరిలో ఇళ్లు ఇళ్లు తిరుగుతూ ఆ వివరాలను నమోదు చేయనున్నారు. ఈ సర్వే కోసం ఎన్యూమరేటర్లతో పాటు వారి పనిని పర్యవేక్షించేందుకు 370 మంది సర్వేయర్లను నియమించారు. ప్రతీ మండలంలో సర్వేను పర్యవేక్షించేందుకు మండల ప్రత్యేక అధికారులను నోడల్ అధికారులుగా నియామకం చేశారు. వీరి ఆధ్వర్యంలోనే ఈ సర్వేను కొనసాగించనున్నారు. సర్వేలో భాగంగా ప్రతీ ఇళ్లు తిరుగుతూ ఈ వివరాలను నమోదు చేయనున్నారు. ఒకవేళ ఆ ఇంటి వారు ఇతర ప్రాంతాలకు వెళ్లిన సమాచారం ఇచ్చి 15 రోజుల్లోపు వచ్చే విధంగా చూసి వివరాలను నమోదు చేయనున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసేవారితో పాటు గల్ఫ్, ఇతర దేశాల్లో ఉద్యోగాల కోసం వెళ్లిన వారి వివరాలను కూడా నమోదు చేయనున్నారు. జిల్లా వ్యాప్తంగా 15 రోజుల పాటు ఈ సర్వేను నిర్వహించే విధంగా ఏర్పాట్లను చేశారు. సర్వేలో భాగంగా ప్రతీ అంశాన్ని సేకరించడంతో పాటు వారి కుటుంబానికి సంబంధించిన అన్ని అంశాలను నమోదు చేస్తారు. కుటుంబం పెద్ద వివరాలతో పాటు చేసే వృత్తి, ఉద్యోగం, ఆస్తులు, విద్య, ఉపాధి వివరాలను నమోదు చేస్తారు. కుటుంబ సభ్యులకు సంబంధించిన వివరాలను తీసుకుంటారు. వారికి సంబంధించిన విద్య, ఉద్యోగం, వ్యాపారంకు సంబంధించిన వివరాలను కూడా నమోదు చేస్తారు. ఇతర దేశాల్లో ఉంటే ఆ వివరాలను కూడా పొందుపరుస్తారు. కుటుంబానికి సంబంధించిన సిర చర ఆస్తుల వివరాలను కూడా సర్వేలో భాగంగా సేకరిస్తారు. ప్రతీరోజు ఈ సర్వే వివరాలను తీసుకోవడంతో పాటు ఏరోజుకు ఆరోజు వీటిని ఆన్‌లైన్‌లో చేసే విధంగా ప్రత్యేకంగా మండల స్థాయిలో ఆపరేటర్ల నియామకం చేస్తున్నారు. వారి ద్వారా వివరాలను నమోదు చేయనున్నారు. సర్వే పూర్తయ్యేలోపు ఆన్‌లైన్ వివరాలను కూడా నమోదు చేసే విధంగా ఏర్పాట్లను చేస్తున్నారు. ప్రభుత్వం ఈ సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ప్రతీ కుటుంబ వివరాలు సేకరించే విధంగా ఎన్యూమరేటర్ బ్లాక్‌లను ఏర్పాటు చేశారు. జిల్లాలో ఈ సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల అంకిత్‌ను నోడల్ అధికారిగా నియమించారు. ఆయన ప్రతీరోజు జిల్లాలో పర్యటించడంతో పాటు సర్వే సజావుగా జరిగే విధంగా పర్యవేక్షించనున్నారు. జిల్లాస్థాయిలో జరిగే ఈ సర్వే కోసం పూర్తిస్థాయి ఏర్పాట్లను చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఒకేసారి జరిగే విధంగా ఈ ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. ఎన్యూమరేటర్లు వారికి కేటాయించిన బ్లాక్‌లోనే పనిచేసే విధంగా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.



అర్గుల్‌లో సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్‌కుమార్

అధ్వానంగా గ్రామీణ రోడ్లు

- కంకర తేలి ప్రమాదకరంగా మారిన బీటీ రోడ్లు
- వాహనదారుల రాకపోకలకు తప్పని అవస్థలు
- ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోని రహదారులు
- పట్టనట్టు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు

5



నూత్‌పల్లి నుంచి నడ్కుడకు వెళ్లే రోడ్డు ఇలా..

మాయమవుతున్న ఫుట్‌పాత్‌లు!

- ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారం చేస్తున్న కొందరు
- వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు
- నగరంలో తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం
- ఆక్రమణలను తొలగించాలని కోరుతున్న ప్రజలు

5



నగరంలో రోడ్లపైనే పార్కింగ్ చేసిన వాహనాలు

నిద్రపోతున్న.. నిఘా నేత్రం!



● సాటాపూర్‌గేట్‌లో సీసీ కెమెరా ను తొలగించిన దృశ్యం

- పని చేయని సీసీ కెమెరాలు
- పలుచోట్ల కెమెరాలు ఉన్నా.. పనిచేయని వైనం
- విచ్చలవిడిగా దొంగతనాలు
- పట్టించుకోని అధికారులు

బోధన్ రూరల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): బోధన్ డివిజన్‌తోపాటు జిల్లాలోని పోలీసు స్టేషన్‌లలో శాంతి భద్రతలను నిఘా వ్యవస్థను మరింత పటిష్ట పర్చేందుకు పోలీసు శాఖ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. సీసీ కెమెరాలను వ్యాపారస్థులు, స్వచ్ఛంద సంస్థలు, బడా వ్యక్తులు ఏర్పాటు చేసేలా పోలీసులు ఎక్కడికక్కడ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. ఒక్కో స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల కోసం విరాళాల రూపంలో నిఘా నేత్రాలను ఏర్పాటు చేయించారు. అయితే సీసీ కెమెరాల ఏర్పాటుపై ఉన్న దృష్టి వాటి పర్యవేక్షణపైన పోలీసు శాఖకు లేకపోవడం క్షేత్రస్థాయిలో సీసీ కెమెరాలు మూలనపడేలా చేసింది. బోధన్ డివిజన్‌తోపాటు జిల్లాలోని వివిధ స్టేషన్ల పరిధిలో సీసీ కెమెరాలు ఉన్న లేనట్టుగానే మారింది. సీసీ కెమెరాలు పని చేయకపోవడం దొంగల చేతికి తాళం ఇచ్చినట్టుగా మారింది. దొంగలు సీసీ కెమెరాలు పని చేయని పరిస్థితులను ఆసరాగా చేసుకుని స్వైర విహారం చేస్తున్నారు. పోలీసులు నిఘా నేత్రాలు నిద్రపోతున్న పట్టించుకోక పోవడం శాంతి భద్రతలకు ఇబ్బందులు కలిగేలా చేస్తుంది.

పదుల సంఖ్యలో ఉన్నా.. పని చేస్తున్నవి కొన్నే

జిల్లాలోని ఎడపల్లి, నవీపేట తదితరల పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు పదులపైనే సీసీ కెమెరాల వరకు ఏర్పాటు చేశారు. ప్రజల భాగస్వామ్యంతో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పోలీసులు కెమెరాలను ఏర్పాటు చేశారు. ఒక్కో కెమెరా వందమంది పోలీసులతో సమానమని పోలీసు అధికారులు చెబుతూ ప్రజలను సీసీ కెమెరాల ఏర్పాటులో భాగస్వాములను చేశారు. స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార, వాణిజ్య సముదాయాల నిర్వాహకులు సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేశారు. గ్రామీణ ప్రాంతాలలో చిన్న చితక పోలీసు స్టేషన్ల పరిధిలో సుమారు పది వరకు సీసీ కెమెరాలు ఉండగా పెద్ద మండలాలు, పట్టణాల్లో రెట్టింపు సంఖ్యలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వివిధ స్టేషన్ల పరిధిలో మేజర్ గ్రామ పంచాయతీలలో, సరిహద్దు గ్రామాలలో ప్రధాన రహదారుల వెంట సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. బోధన్, నవీపేట, ఎడపల్లి, రెంజల్, కోటగిరి, వర్ని, తదితరల ప్రాంతాల్లో అధిక సంఖ్యలో సీసీ కెమెరాల ఏర్పాటు జరిగింది. నవీపేట, ఎడపల్లి తదితర మండలాల్లోని ప్రధాన కూడళ్లు, ముఖ్యప్రదేశాలలోని సీసీ కెమెరాలన్నీ నిద్ర పోతున్నాయి. నిఘా వ్యవస్థ నిద్రపోతున్న పోలీసులు పట్టించుకునే పరిస్థితులు లేవు. కోటగిరి పోలీసు స్టేషన్ పరిధిలో సుమారు 10పైనే సీసీ కెమెరాలు ఉండగా ఇందులో సగం కెమెరాలు పని చేయడం లేదు. బస్టాండ్‌లలోని ప్రధాన కూడలిలో సీసీ కెమెరా పని చేయడం లేదంటే పరిస్థితులు ఎలా ఉన్నాయో అంచన వేసుకోవచ్చు. సీసీ కెమెరాలు మొక్కుబడిగానే మారాయి. ప్రధాన కూడళ్లు, ముఖ్యమైన ప్రాంతాలలో కెమెరాలు పని చేయకపోయిన పోలీసులు పట్టించుకోకపోవడం కెమెరాల నిర్వహణపై పోలీసులకు ఉన్న పర్యవేక్షణను చెప్పకనే చెబుతుంది. పర్యవేక్షణ లేనప్పుడు సీసీ కెమెరాల ఏర్పాటు ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

పని చేయని కెమెరాలు.. వరుస దొంగతనాలు

జిల్లాలోని ఎడపల్లి, నవీపేట,కోటగిరి, వర్ని, బోధన్ తదితర పోలీసు స్టేషన్ల పరిధిలోని సీసీ కెమెరాలు పని చేయకపోవడం దొంగలకు కలిసి వచ్చేలా మారింది. దొంగలు విచ్చలవిడిగా పెట్రేగిపోతున్నారు. ఇటీవల ఎడపల్లి మండలం బాపూనగర్, జానకంపేట ఆలయాల్లో చోరీ ఘటనలే ఇందుకు తార్కణంగా చెప్పుకోవచ్చు. ఎడపల్లి, నవీపేట, బోధన్, వర్ని, కోటగిరి వారాంతపు సంతలో సెల్‌ఫోన్లు, నగదు, ద్విచక్ర వాహనాలు మాయం కావడం శోచనీయం. వారాంతపు సంతల్లో వరుసగా చోరీలు జరిగిన కనీసం పోలీసులు పసిగట్ట లేకపోవడం ప్రధాన కూడళ్లలోని సీసీ కెమెరాలు పని చేయకపోవడం గమనార్హం. నిఘా నేత్రాలు నిద్రపోతుండడం దొంగలకు కలిసి వస్తుంది. ఇంత జరుగుతున్న పోలీసులు మాత్రం నిద్రమత్తు వీడడం లేదు. సీసీ కెమెరాల వ్యవస్థను మెరుగుపర్చుకోవడం లేదు. నిఘా నేత్రాలను మెరుగుపర్చేందుకు పోలీసు ఉన్నతాధికారులు దృష్టి పెట్టాల్సి ఉంది.

కెమెరాలను మెరుగుపరుస్తాం..

: శ్రీనివాస్, ఏసీపీ, బోధన్

అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో సీసీ కెమెరాలు పని చేసేలా చూస్తామని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. సీసీ కెమెరాలు తప్పనిసరి పని చేయాలని సంబంధిత స్టేషన్ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. సాంకేతిక కారణాల వల్ల కెమెరాలు పని చేయకపోయిన వాటిని వెంటనే మెరుగుపర్చుకోవాలన్నారు. స్టేషన్ల వారిగా సీసీ కెమెరాల వివరాలు సేకరిస్తామన్నారు. దొంగతనాలను అదుపులో పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.



బీరు జోరు!



- జిల్లాలో రికార్డు స్థాయిలో బీర్ల విక్రయాలు
- గతంతో పోలిస్తే అమ్మకాలు డబుల్
- ఎక్సైజ్ శాఖకు భారీ ఆదాయం
- ఈ నెల అమ్మకాల్లో ఎనిమిదో స్థానంలో జిల్లా

సుభాష్‌నగర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో జోరుగా బీర్ల విక్రయాలు జరిగాయి. మందు బాబులు రికార్డు స్థాయిలో బీర్లను తాగేశారు. గత సంవత్సరంతో పోలిస్తే సుమారు 15 శాతం ఎక్కువగా బీర్లను తాగి ఎక్సైజ్ శాఖకు భారీ ఆదాయాన్ని సమకూర్చారు. అక్టోబరు నెలలో దసరా పండుగ ఉండటంతో మందుబాబులు ఎక్కువగా బీర్లను ఆశ్రయించారు. జిల్లాలో 102 వైన్సులు ఉన్నాయి. నగరంతో పాటు వివిధ డివిజన్‌లలో సుమారు 19 బార్లు ఉన్నాయి. నిజామాబాద్ స్టేషన్ పరిధిలో 35 వైన్సులు, 12 బార్లు ఉన్నాయి. నిజామాబాద్‌తో పాటు పలు డివిజన్‌లలో బీర్ల అమ్మకాలు పెరిగాయి. అక్టోబరు నెలలోనే సుమారు బీర్ల అమ్మకాలు రికార్డు స్థాయిలో జరిగాయి. అక్టోబర్ నెలలోనే సుమారు 101 కోట్ల 63లక్షల బీర్ల అమ్మకాలు జరిగాయి. గత సంవత్సరం కేవలం 92కోట్ల 8లక్షల 91 బీర్ల అమ్మకాలు జరిగాయి. సుమారు 10 కోట్లకు పైగా అమ్మకాలు పెరిగాయి. గత సంవత్సరం లక్షా 66వేల 354 బీర్ల కేసులు అమ్ముడు పోగా ప్రస్తుతం లక్షా 90వేల 968 కేసులు అమ్ముడు పోయాయి. దీంతో పాటు ఐఎంఎల్ మందు సైతం ఎక్కువ స్థాయిలో అమ్ముడు పోయాయి. గత అక్టోబర్‌తో పోలిస్తే 9.4 శాతం పెరిగింది. గత అక్టోబర్‌లో 86వేల 517 కేసులు అమ్ముడుపోగా ప్రస్తుత అక్టోబర్ నెలలో 94వేల 614 కేసులు అమ్ముడు పోయాయి. జిల్లా మొత్తంగా 954 కోట్ల అమ్మకాలు జరిగాయి. ప్రతీసారి ఆప్టెక్ కోసం అధికారులు నెల చివరాఖరులో ఆందోళనకు గురవుతుంటారు. ప్రస్తుతం అక్టోబర్ నెల వారికి కలిసొచ్చింది. అమ్మకాలు రికార్డు స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాను ఎనిమిదో స్థానంలో నిలిపారు.

చేపల మార్కెట్ కలేనా ?


చేపల మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నాటి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్

- శంకుస్థాపన జరిగి ఏడాది!
- అయినా నేటికి ప్రారంభం కాని పనులు
- ఆందోళనలో మత్స్యకార్మికులు



నిర్మించే ప్రదేశం


చేపల విక్రయించే స్టాల్

డిచ్‌పల్లి, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి మండల కేంద్రంలో రూ.50లక్షలతో (నీలివిప్లవం స్కీం) చేపల మార్కెట్ నిర్మించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా గత ఏడాది సెప్టెంబరు14న ఘనంగా శంకుస్థాపన చేశారు. 11నెలలు గడిచినా ఇప్పటి వరకు పనుల ఊసే లేకపోవడంతో శిలాఫలకం వెక్కిరిస్తుంది. రాష్ట్రంలో శాసన సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో హడవిడిగా శంకుస్థాప చేశారు. దీని కోసం చెరువుకట్టపై ఖాళీ ప్రదేశాన్ని చదును చేయించారు. నిర్మాణ పనులు ప్రారంభం కాకముందే చేపల విక్రయం స్టాల్‌ను తీసుకొచ్చి అక్కడ ఏర్పాటు చేశారు. కానీ నిర్మాణ పనులు మాత్రం ప్రారంభకాకపోవడంతో మత్స్యకార్మికుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. చేపల విక్రయం రోడ్డు పక్కన జరగడమే అదే తంతుగా మారింది. మత్స్యకార్మికులకు కనీస వసతులు లేక డిచ్‌పల్లి మార్కెట్‌లో తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. మూ త్రశాలలు, తాగునీరు వంటి వసతులు ఏమి లేవు. దీంతో దూర ప్రాంతాలనుంచే వ్యాపారులకు, మత్స్యకార్మి కులు ఇక్కట్లు పడుతున్నారు. ప్రతి ఆదివారం డిచ్‌పల్లి లో చేపల విక్రయాలు అధికంగా జరుగుతుంటాయి. నిజామాబాద్, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి, మోపాల్ చు ట్టూ పక్కల గ్రామాల ప్రజలు, ఈ మార్కెట్‌కు వస్తుం టారు. బుధవారం వారంతపు సంత తో ఈ చేపల మార్కెట్ రద్దీగా ఉంటుంది. వసతులు లేక వ్యాపార స్థులు, వినియోగదారులు ఇబ్బందులుపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఈ పనులు ప్రారంభిస్తారేదో అని అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయంలో స్థానిక ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి స్పం దించి మత్స్యకార్మికులకు, వ్యాపారస్థులకు న్యాయం చేయాలని, చేపల మార్కెట్ ను నిర్మించాలని కోరుతున్నారు.

ఈ చేపల మార్కెట్ నిర్మాణ విషయం ఇటీవల ఎమ్మెల్యే భూపతిరెడ్డి రామడుగు ప్రాజెక్టు గ్రామంలో మాట్లాడుతూ... డిచ్‌పల్లి చేపల మార్కెట్ నిర్మాణ భవనపనులు రూ.50లక్షల మంజూరు అయ్యాయని, కానీ మరో రూ.50లక్షల మంజూరు కోసం ఫిషరిస్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ తో కలిసి సీఎంను కలిసి వివరిస్తానని, పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో శంఖు స్థాన చేసిన ప్రదేశం గాకుండా డిచ్‌పల్లిలో మరో ప్రాంతంలో ఈ మార్కెట్ ఏర్పాటు కు కృషి చేస్తానని తెలిపారు.


పిల్లల్లో పోషణ లోపాన్ని నివారించాలి

▸▸ కోఆర్డినేటర్ రాంబాబు


కోటగిరిలో మాట్లాడుతున్న పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రాంబాబు

కోటగిరి,నవంబరు5(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల్లో బరువు తక్కువ, పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రాంబాబు సూచించారు. కోటగిరి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎస్ఎస్ఎఫ్‌పీ(సూపర్‌వైజరీ సప్లై మానిటర్నింగ్ ఫీడింగ్ ప్రోగ్రామ్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ పోషకాహార కార్యక్రమంలో భాగంగా పిల్లలకు నిరంతరం సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పిల్లలలో తీవ్రమైన పోషకాహార లోపాన్ని గుర్తించాలన్నారు. చిన్నారులకు ఆకలి పరీక్షలు తప్పనిసరి నిర్వహించాలన్నారు. ఆరు నుండి 18నెలల లోపు పిల్లలకు 10గ్రాముల బాలమృతం, 19నుండి 36నెలల పిల్లలకు 30గ్రాముల బాలమృతం, 37నుండి 59నెలల పిల్లలకు 50గ్రాముల బాలమృతం తినిపించాలని సూచించారు. రోజుకు నాలుగు పూటలు బాలమృతం తినిపించి పోషకాహార లోపాన్ని అధిగమించాలని సూచించారు. చిన్నారుల తల్లులకు పిల్లల సంరక్షణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎప్పటికప్పుడు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో జానకి, సూపర్‌వైజర్‌లు మణి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి


లక్ష్మణ్(ఫైల్)

నవీపేట,నవంబరు5(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సుభాష్‌నగర్ కాలనీకి చెందిన గుంజే లక్ష్మణ్ (75)అనే వ్యక్తి చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడని ఎస్ఐ వినయ్ తెలిపారు. గత నెల 20న లక్ష్మణ్ ప్యాసింజర్ ఆటోలో నవీపేట నుంచి నిజామాబాద్ వెళ్తుండగా జగ్గారావు ఫారం శివారులో ఆటో బోల్తా పడడంతో అతని కుడి కాలికి తీవ్ర గాయాలయ్యాయని అన్నారు. వెంటనే అతనిని చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. మృతుడి మనవడు శ్రావణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. 1992సంవత్సరంలో గుంజ లక్ష్మణ్ అయోధ్యలో జరిగిన కర సేవలో పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

రెంజల్,నవంబరు5(ఆంధ్రజ్యోతి): యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి చెడు వ్యసనాలకు అటవాటు పడకుండా మంచి మార్గంలో ముందుకు సాగాలని ఎస్ఐ సాయన్న అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పోలీసు కళా బృందం ఆధ్వర్యంలో రెంజల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వివరించారు. ప్రధానంగా మూఢనమ్మకాలు నమ్మవద్దని, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, యువత చెడు మార్గానికి దూరంగా ఉండాలన్నారు. సమాజంలో అందరు శాంతియుతంగా కలిసిమెలిసి జీవించి సమాజంలో జరుగుతున్న నేరాలు,చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్న ఉద్దేశంతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో ముందుండాలని, మహిళ భద్రత కోసం రక్షణ షీటీమ్ ఉంటుందని పేర్కొన్నారు. ఏదైన అత్యవసర సమయంలో పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఒక్కొ సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంఈవో అంజనేయులు, పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్, పీడీకృష్ణమూర్తి, టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో సీసీ రోడ్డు పనుల ప్రారంభం


సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్

ఎల్లారెడ్డి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణంలోని 8, 9, 10వ వార్డులలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులను నాణ్యతగా చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నీలకంఠం, నాయకులు నునుగొండ శ్రీనివాస్, పోచయ్య, విద్యాసాగర్, సుభాష్, తిరుపతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే


ఎన్యూమరేటర్లకు శిక్షణను ఇస్తున్న సిబ్బంది

నవీపేట,నవంబరు5(ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాలలో బుధవారం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టడం జరుగుతుందని తహసీల్దార్ వెంకట రమణ తెలిపారు. సర్వేకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సర్వేకు వచ్చే అధికారులకు ప్రజలు తగిన సమాచారం అందించి సహకరించాలని ఆయన కోరారు.

ఆర్మూర్‌రూరల్: ఆర్మూర్, ఆలూర్ మండలం లోని వివిధ గ్రామాలలో బుధ వారం సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహిస్తు న్నట్టు ఎంపీడీవో సాయిరాం తెలిపారు. ఉమ్మడి మండలంలోని గ్రామాలలో సుమారు 56వేల జనాభా ఉందని, 15వేల పైగా నివాసగృహాలు ఉన్నాయ న్నారు. ఆర్మూర్ మండలా నికి 72బ్లాకులు, ఆలూర్ మండలానికి 33బాక్షులు ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 105 బ్లాకు లు, 105మంది ఎన్యూమా రేటర్‌లను, ఎనిమిది మంది సూపర్ వైజర్‌లను నియమించినట్టు ఎంపీడీవో సాయిరాం తెలిపారు.

వర్ని: చందూర్ మండల కేంద్రంలో నవంబర్ 6నుంచి సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం కానుంది. సర్కిల్‌లో 2,532 ఇళ్లు ఉండగా దాదాపు 4వేల పై బడి మంది జనాభా నివసిస్తున్నారు. ఈ ప్రాంతంలో సర్వే చేసేందుకు మొత్తం ముగ్గురు సూపర్‌వైజర్లను కేటాయించారు. 26మంది ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరిగి ఫీల్డ్ సర్వే చేసి కులం, మతం, ఆదాయం, ప్రస్తుత సామాజిక పరిస్థితులను రికార్డు చేస్తారని ఎంపీడీవో నీలావతి తెలిపారు.

సిరికొండ: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామజిక, ఆర్థిక సర్వే బుధవారం నుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రారంభి స్తున్నట్లు సిరికొండ ఎంపీడీవో కె.ఆర్. మనోహర్‌రెడ్డి చెప్పారు. మంగళవారం సిరికొండలో జరిగిన ఒక సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో సర్వే కోసం అన్ని ఏర్పాట్లను చేసినట్లు ఆయన చెప్పారు. 30 గ్రామ పంచాయతీల్లో 2011 జనాభ లెక్కల ప్రకారం 11480 గృహాలు ఉండగా 41679 జనాభ ఉందని ఆయన తెలిపారు.

- ముప్కాల్ మండలంలోని నేటి నుంచి సమగ్ర ఇంటింటి సర్వే

ఆర్మూర్‌రూరల్: ముప్కాల్ మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో ఎండి.గౌస్‌మోహీనోద్దిన్ తెలిపారు. ముప్కాల్ మండలానికి 40బ్లాకులు చేశామన్నారు. మొత్తం 40 బ్లాకులు, 40మంది ఎన్యూమారేటర్‌లను, ఐదుగురు సూపర్‌వైజర్‌లను నియమించినట్టు ఎంపీడీవో ఎండి.గౌస్‌మోహీనోద్దిన్ తెలిపారు. సామాగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎన్యూమారేటర్‌లకు సూచించారు.

డిచ్‌పల్లి:రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నేటి నుంచి చేపడుతున్న కుల గణన సర్వేను ఎన్యుమలేటర్‌లు పకడ్బందీగా నిర్వహించాలని స్పెసల్ ఆఫీసర్ యోహాన్,ఎంపీడీవో రవీందర్, ఎంపీవోలు సూచిం చారు. .

పెద్ద కొడప్‌గల్: ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో చేపట్టనున్న కులగణన సర్వేపై మంగళవారం పెద్ద కొడప్‌గల్ రైతు వేదికలో ఉపాధ్యాయులకు అధికారులు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో లక్ష్మికాంత్ రెడ్డి మాట్లాడుతు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఉపాధ్యాయులు సర్వేను ఎలా నిర్వహించాలో వివరించారు. సర్వే చేసే సమయంలో కుటుంబ సభ్యులు వివరాలు, వారి ఆర్థిక పరిస్థితి, భూముల వివరాలు, పశుసంపద తదితర వివరాలు కుటుంబ సభ్యులను అడిగి జాగ్రత్తగా సేకరించాలని సూచించారు. 6 నుంచి 9 వరకు ప్రతి ఇంటికి సిబ్బంది వచ్చి స్టిక్కర్ వేస్తారని, అది పూర్తయిన తర్వాత సమగ్ర సర్వే చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కిషన్,ఆర్ఐ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

గాంధారి:గాంధారి మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సామాజిక,ఆర్థిక,విద్య, రాజకీయ, ఇంటింటి కుటుంబసర్వే నేపథ్యంలో ఎన్యూమరేటర్లకు శిక్షణను ఇచ్చారు.ఈ సందర్భంగా సర్వేలో చేపట్టాల్సిన అంశాలపై శిక్షణను ఇస్తు తప్పులు లేకుండా సర్వేచేసే విధానాన్ని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పాల్గొన్నారు.

దోమకొండ:మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వేపై ఎనిమినినేటర్స్, సూపర్ వైజర్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 68 ఈబీలుగాను పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిదన్నారు. కార్యక్రమంలో ఏపీఎం రాజు, నాయాబ్ తహసీల్దార్ రేఖ, ఏంఈవో, సూపర్ వైజర్‌లు, ఎనిమిరెటర్లు పాల్గొన్నారు.

దోమకొండ, (బీబీపేట):బీబీపేట మండల కేంద్రంలో మంగళవారం సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వేపై ఎనిమినినేటర్స్, సూపర్ వైజర్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో తెలిపారు.

నిజాంసాగర్: ఈనెల 6వ తేది నుంచి నిర్వహించ నున్న సోషల్ ఎకనామిక్స్ సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ భిక్షపతి తెలిపారు. మంగళవారం అచ్చంపేటలోనివేదిక సమావేశ హాల్‌లో మండలాల సూపర్ వైజర్లకు ఎమ్యూనరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ తిరుపతి ప్రసాద్, తహసీల్దార్ భిక్షపతి, మహ్మద్ నగర్ తహ సీల్దార్ సవాయిసింగ్, ఎంఈవోలు, అమర్‌సింగ్ ఉన్నారు.

మద్నూర్: సమగ్ర ఇంటింటి కటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని కుటుంబ సభ్యుల వివరాలు నమోలు చేసిన తరువాత ఇంటికి స్టిక్కర్ అతికించాలని ఎంపీడీవో రాణి అన్నారు. ఈ కార్యక్రమంలో టీవోటీ పట్టాభి, మల్లేశం, ఎంపీవో వెంకట నర్సయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాలభైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు


కాలభైరవ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

రామారెడ్డి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దామోదర రాజ నర్సింహా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రం ఇసన్నపల్లి గ్రామాల మధ్య వెలిసిన భైరవుని ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ గర్భగుడిలో ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహా ఉత్తమ పురోహితులు శ్రీనివాస్ శర్మ మంత్రోచ్చరణలతో క్షీరాభిషేకం, సింధూర, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత, అభివృద్ధి గురించి ఆలయ సూపరింటెండెంట్ బుర్ర ప్రభు రాంచంద్రం గుప్త ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహాకు చదివి వినిపించారు. మంగళవారం ఉదయం ఆరు గంటలకు ఉప ముఖ్యమంత్రి ఆలయ పక్కనే ఉన్న బావిలో స్నానం చేసి తడి బట్టలతో గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు శాలువా కప్పి మెమోంటో అందజేసి ఘనంగా సన్మానించారు. కార్తీక మాసం మొదటి మంగళవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరై కిటకిటలాడింది. ఈ సందర్భంగా భక్తులు ఓం భైరవ... ఓం ఓం శ్రీ కాలభైరవ స్వామి నినాదాలతో ఆలయం దద్దరిల్లిన వైనం చోటు చేసుకుంది. ప్రత్యేక దర్శనం అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి ఎస్ఐ నరేష్, కాంగ్రెస్ నాయకులు మేర రవి, లింబాద్రి, ప్రవీణ్, ఆలయ జూనియర్ అసి స్టెంట్ చౌటి లక్ష్మణ్, సిబ్బంది నాగరాజు, వ్యాపారులు, రాజకీయ నాయకులు, వైద్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బాలుడిపై ఫోక్సో కేసు నమోదు

నాగిరెడ్డిపేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): నాగిరెడ్డిపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలునిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డి సీఐ రవీందర్‌నాయక్ తెలిపారు. మంగళవారం ఆయన నాగిరెడ్డిపేట పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికపై, అదే గ్రామానికి చెందిన బాలుడు అత్యాచారం జరిపినట్లు తెలిపారు. బాధితురాలు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ధాన్యాన్ని నాణ్యత ప్రకారం కొనుగోలు చేయాలి

- జిల్లా వ్యవసాయశాఖ అధికారి తిరుమలప్రసాద్

పిట్లం నవంబరు 5(ఆంధ్రజ్యోతి): రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వరి ధాన్యం నాణ్యత ప్రకారం ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని జిల్లా వ్యవసాయశాఖ అధికారి తిరుమలప్రసాద్ అన్నారు.మంగళవారం బోల్లక్‌పల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు.ఆనంతరం రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకు న్నారు. ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, ప్రభుత్వ నిబంధనాల ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు రైతులకు ప్రభుత్వ కోనుగోలు కేంద్రాలలో రైతులకు గిట్టుబాటు దర ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు.ఆయన వెంట ఎఈఓ ప్రదీప్, రైతులు ఉన్నారు.

అమరవీరుల స్మారక సభను జయప్రదం చేయాలి

జక్రాన్‌పల్లి, నవంబరు5(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలో ఈనెల 8న నిర్వహించే అమరవీరుల స్మారక సభను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయు జిల్లా ప్రధానకార్యదర్శి దాసు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని తొర్లికొండ గ్రామంలో ఇఫ్ట్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అమరవీరుల స్మారక సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయు మండల ప్రధానకార్యదర్శి, ఐఎఫ్‌టీయు నాయకులు గణేష్, శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

డివీకే విగ్రహోష్కరణను విజయవంతం చేయండి

ముప్కాల్, నవంబరు5(ఆంధ్రజ్యోతి): బీడీకార్మికులకు పీఎఫ్ ప్రవేశపెట్టిన ఆర్మూర్‌లో చేపట్టే డివి.కృష్ణ విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలని టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి ఎం.ముత్తెన్న అన్నారు. మంగళవారం బాల్కొండ మండలం కిసాన్‌నగర్ గ్రామంలో వీజె బీడీ సెంటర్ వద్ద డివి.కృష్ణ విగ్రహావిష్కరణ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో జిల్లానాయకులు అర్వింద్, మండల నాయకులు తూర్పటి శ్రీనివాస్, దేవదాస్, రాకేష్, వినోద్, రాజేశ్వర్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్: మార్క్స్ విప్లవ యోధుడు డివి.కృష్ణ విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలని మాస్‌లైన్ మండల కార్యదర్శి జి.కిషన్ కోరారు. మంగళవారం మండలంలోని దొన్‌పాల్ గ్రామంలో డివి.కృష్ణ పోస్టర్లను ఆవిష్కరించారు. రాష్ట్ర సెక్రె టరేట్ వి.ప్రభాకర్, జిల్లా కార్యదర్శి బి.కృష్ణ, ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి.దేవరాం, డి.దివ్య, గోదావరి, సీహెచ్.ముత్తెన్న, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కామారెడ్డిటౌన్,నవంబరు 5(ఆంధ్రజ్యోతి):కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల హామీలలో పెట్టిన ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కామారెడ్డి డీపో నాయకులు మంగళవారం కలెక్టరేట్‌లో వినతి పత్రం అందించారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో వీలినచేయడానికి గెజిట్ విడుదలైనందున అపాయింట్‌మెంట్ డేట్ ప్రకటించి జీవో విడుదల చేయాలని అన్నారు. ట్రేడ్ యూనియన్‌లు పునరుద్ధరించాలని, 2021 వేతన సవరణ చేయాలని, మహాలక్ష్మీ పథకం డబ్బులు నెలకు రూ.350 కోట్లు ఆర్టీసీకి చెల్లించాలని,కొత్తబస్సులు కొనుగోళ్లను ఆర్టీసీనే చేపట్టాలని,రిక్రుట్‌మెంట్‌చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీడీదాస్, కృష్ణమూర్తి, శేఖర్, క్రాంతి,సుభాష్‌రెడ్డి, బుచ్చిరెడ్డి,ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి


మామిడిపల్లిలో పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి

మాక్లూర్, నవంబరు5(ఆంధ్రజ్యోతి): రైతులు తమ పశువుల పునరుత్పత్తి సామర్థ్యం తగ్గకుండా ఉండాలంటే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరిగా వేయించాలని పశుసంవదర్శక శాఖ అధికారిణి డాక్టర్ కిరణ్‌దేశ్‌పాండే, డాక్టర్ ఉమమాసాహెర్‌లు అన్నారు. మంగళవారం మండలంలోని మామిడిపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 490ఆవులు, గేదేలకు గాలికుంటు వ్యాధి నిరోదక టీకాలు వేశారు. పశువైద్య సిబ్బంది వినిత, కళ్యాణి, హైమద్‌పాషా, గంగాధర్, శ్యామలతో పాటు రైతులు పాల్గొన్నారు

కోటగిరి: రైతులు తమ పశువులకు తప్పనిసరి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని కోటగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు సూచించారు. పొతంగల్ మండలంలోని సుంకిని గ్రామంలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామంలో వందలాది పశువులకు టీకాలు వేయించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు సురేష్ కుమార్, సిబ్బంది సుధీర్ గౌడ్, నగేష్, సాయిలు, రియాజ్, పంచాయతీ కార్యదర్శి రాము తదితరులు పాల్గొన్నారు

తాడ్వాయి: మండలంలోని కరడ్‌పల్లి గ్రామంలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు మండల పశు వైద్య అధికారి రమేష్ తెలిపారు. ఇందులో 1006 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఇందులో పశు వైద్య అధికారి అనూష, పోచయ్య, కొండల్‌రెడ్డి, ప్రేమ్‌సింగ్, సిబ్బంది, మహిపాల్‌రెడ్డి, బ్రహ్మం, బాల్‌చందర్, ఎల్లయ్య, కిష్టయ్య, పాల కేంద్రం అధ్యక్షులు నారాయణ రెడ్డి, పాల కేంద్రం సిబ్బంది మర్రి సాయిరెడ్డి, సూర్యకాంత్‌రెడ్డి, నారాయణ, జంగం నవీన్, చంద్రయ్య పాడి రైతులు పాల్గొన్నారు.

ఉచిత కంటి ఆపరేషన్‌లు

ఆర్మూర్‌టౌన్, నవంబరు5(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని లయన్స్ భవన్‌లో లయన్స్‌క్లబ్ నవనాథపురం ఆధ్వర్యంలో మంగళవారం పలువురికి ఉచిత కంటి ఆపరేషన్‌లు నిర్వహించారు. మోతెబిందువు ఉన్న వారిని గుర్తించి డాక్టర్ భుజంగ్‌రావు కంటి ఆపరేషన్‌లు చేశారు. అనంతరం కంటి ఆపరేషన్‌లు చేయించుకున్న వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ నవనాథపురం అధ్యక్షుడు చెరుకు పృథ్వీ రాజ్‌గౌడ్,సభ్యులు ఉదయ్,శశిధర్‌రెడ్డి, పవన్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేత

ఏర్గట్ల, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తడపాకల్ గ్రామానికి చెందిన మహమ్మద్ ఇమామ్ వెన్నునొప్పితో బాధపడుతూ హైదరాబాద్‌లోని కార్పోరేట్ ఆసుపత్రిలో చేరగా మంగళవారం విషయం తెలుసుకున్న బాల్కొ ండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ స్పందించి వైద్య చికిత్స కోసం రూ.2లక్షల50వేల ఎల్ఓసీ మంజూరీ చేయించారు. బాధితుడు ఇమా మ్ ముత్యాల సునీల్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మానసిక ప్రశాంతత కోసం ధ్యానం

డొంకేశ్వర్, నవంబరు5(అంధ్రజ్యోతి): ప్రతీఒక్కరు జీవితంలో ధ్యాం చేసి పిరమిడ్ శక్తిని ఉపయోగించి శాఖాహారాన్ని భుజించాలని పీఎస్ఎస్ఎం జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ సాయికృష్ణరెడ్డి అన్నారు. డొంకేశ్వర్ మండలం నూత్‌పల్లి గ్రామంలో పీఎస్ఎస్ఎం పిరమిడ్ పీచువల్ సొసైటీ మైమెంట్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు జగద్గీరు బ్రహ్మర్షి సుభాష్ పత్రీజి వారి జన్మదినం నవంబర్ 11 సందర్భంగా నవంబర్ 1 నుంచి 11వరకు మండలంలో పత్రీజీ గారి యొక్క జన్మదిన వేడుకలను 11రోజుల పాటు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. మానవ జీవితంలో ప్రతీరోజు శాఖహారాన్ని భుజించాలని అన్నారు. ఆధునీక యుగంలో ప్రతీఒక్కరికి ధ్యానం ఎంతో అవసరమని మానసిక ప్రశాంత కొరకు ధ్యానం చేయాలని కోరారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు కేజీబీవీ విద్యార్థిని ఎంపిక

ఆర్మూర్‌రూరల్, నవంబరు5(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్‌లో కేజీబీవీ కళాశాల విద్యార్థిని శ్రీనిధి రాష్ట్ర స్కూల్ గేమ్స్ అండర్-19 సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల ప్రత్యేక అధికారిణి గంగామణి తెలిపారు. ఇటీవల ఆర్మూర్‌లోని సాంఘీక సంక్షేమ బాలికల కళాశాల క్రీడా మైదానంలో జరిగిన ఉమ్మడి జిల్లా స్కూల్‌గేమ్స్ అండర్-19 సాఫ్ట్‌బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఈనెల 8వ తేదీ నుంచి బెల్లంపల్లిలో జరగనున్న రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో శ్రీనిధి పాల్గొంటుందన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిని ఉపాధ్యాయ బృందం అభినందించారు.

గంగపుత్రులకు చేపపిల్లల పంపిణీ

కమ్మర్‌పల్లి, నవంబరు 5: (ఆంధ్రజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం గంగపుత్రుల ఉపాధి, అభివృద్ధి నిమిత్తం ప్రతీసంవత్సరం మాదిరి ఈఏడిదికూడ ఉచిత చేపపిల్ల పంపిణికార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగ మంగళవారం స్థానిక ఎంపీడీవో రాజాశ్రీనివాస్ జిల్లా గంగపుత్రసంఘం సభ్యులు, మత్సశాఖ అభివృద్ధి అధికారుల మండలంలోని గంగపుత్ర సంఘాలకు గ్రామాల వారిగా చేపపిల్లలను పంపిణిచేశారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సభ్యులు, అధికారులు పాల్గొన్నారు

కార్మికుడికి రూ.15 వేల ఆర్థిక సహాయం

కమ్మర్‌పల్లి, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉప్లూర్‌గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు స్వామి గత నెలరోజుల క్రితం విద్యుదాఘాతనికి గురై తీవ్రంగా గాయపడి ఇంటివద్దె చికిత్స పొందుతున్నాడు. కుటుంబపరిస్థితి బాగలేకపోగా రోక్కాడితే తప్పడొక్క నిండని పరిస్థితిని గుర్తించిన గ్రామానికి చెందిన 2006-7 విద్యాసంవత్సరం పదోతరగతి పూర్వ విద్యార్థులు మంగళవారం తమవంతుగా రూ.15వేల పోగుచేసి బాధితుడికి ఆర్థిక సహాయంగా అందజేశారు.

భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కల్యాణం

వేల్పూర్, నవంబరు5(ఆంధ్రజ్యోతి): కార్తికమాసం పురస్కరించుకొని వేల్పూర్ మండల కేంద్రంలోని ఎస్సీ బీసీ కాలనీలో దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కళ్యాణం, దీపోత్సావాన్ని నిర్వహించారు. అనంతరం పురోహితులు కరుణకర్ శర్మ, పవన్‌శర్మదేవి ఉత్సవ కమిటీసభ్యులు, శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు శివలింగానికి క్షీరాభిషేకం నిర్వహిం చారు.

నూతన డీఈవోకు సన్మానం

నిజామాబాద్ అర్బన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):జిల్లా విద్యాశాఖ అధికారిగా నూతనంగా నియమితులైన డైట్ లెక్చరర్ అశోక్‌కు మంగళవారం పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యా యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. ఆయనను కలిసిన వారిలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ల సురేష్, ఉపాధ్యాయులు, ట్రస్మా నగర అధ్యక్షుడు ధర్మరాజు, తదితరులు ఉన్నారు.



తెరుచుకున్న మహంతం రైల్వే గేటు

● మరమ్మతుల కోసం మూడు రోజుల క్రితం గేటును మూసివేసిన అధికారులు

నవీపేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లా నవీపేట మండలంలోని మహంతం రైల్వే గేటును మంగళవారం ఉదయం అధికారులు తిరిగి తెరిపించారు. నవీపేట, జానకంపేట రైల్వే స్టేషన్ల మధ్యన ఉన్న 189నెంబర్ గల మహంతం రైల్వే గేటు వద్ద పట్టాల మరమ్మతుల కోసం గత శనివారం రైల్వే గేటును అధికారులు మూసి వేశారు. మూడు రోజులుగా కొనసాగిన పట్టాల మరమ్మతులు మంగళవారం ఉదయం పూర్తి కావడంతో రైల్వే గేటును తెరిపించడం జరిగిందని రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ ఎస్.దిగంబర్ తెలిపారు. రైల్వే గేటుకు ఇరువైపులా బీటీ రోడ్డు పనులు కూడా మంగళవారం చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రైలు పట్టాల మరమ్మతుల కారణంగా గత శనివారం మధ్యాహ్నం మహంతం రైల్వేగేటును మూసి వేసిన విషయం తెలిసిందే.



మహంతం రైల్వే గేటుకు ఇరు వైపులా బీటీ రోడ్డు వేస్తున్న దృశ్యం

అధ్వానంగా గ్రామీణ రోడ్లు

జర దేఖో

» కంకర తేలి ప్రమాదకరంగా మారిన బీటీ రోడ్లు
» వాహనదారుల రాకపోకలకు తప్పని ఇబ్బందులు
» ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోని రహదారులు
» పట్టనట్టు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు



నికాల్‌పూర్ నుంచి కోమన్‌పల్లి వెళ్లే రోడ్డు ఇలా..

డొంకేశ్వర్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామీణ రహదారులు అధ్వానంగా మారాయి. కంకర తేలి గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా తయారయ్యాయి. దీంతో వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాలు మారినా.. గ్రామీణ ప్రజల అవస్థలు మాత్రం తొలగడం లేదు. డొంకేశ్వర్ మండల పరిధిలో ప్రమాదకరంగా మారిన రోడ్లపై ప్రయాణించాలంటే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు తప్పడంలేదు. అత్యవసర సమయాల్లో గమ్యాన్ని చేరుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతు న్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. గుంతల రోడ్లపై వెళ్లడం వల్ల వాహనాలు తొందరగా చెడిపోతున్నాయని ఆందోళన చెందుతున్నారు.

బీటీ రోడ్ల కోసం ఎదురుచూపులు..

డొంకేశ్వర్ మండల పరిధిలోని అన్నారం ఇందిరా భవనం నుంచి సిర్పూర్ హన్మాన్ ఆలయం వరకు ఎన్నో ఏళ్ల నుంచి గుంతల రోడ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నికాల్‌పూర్ నుంచి కోమటిపల్లి వెళ్లే రహదారి అడుగుకు గుంత ఏర్పడి నానా అవస్థలు పడుతున్నారు. రోడ్ల విషయంలో ప్రభుత్వాలు పట్టింపు లేకపోవడంతో ఏళ్ల గడుస్తున్నప్పటికీ ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు రావడంలేదు. గుంతల రోడ్లపై ప్రయాణం చేయాల్సిన దుస్థితి ప్రజలకు నెలకొంది. అన్నారం నుంచి సిర్పూర్ వరకు నికాల్‌పూర్ నుంచి కోమటిపల్లి వరకు నూత్‌పల్లి శివాలయం నుంచి నడ్కుడ మల్లన్న ఆలయం వరకు ఆయా గ్రామాలకు వెళ్లే రోడ్లతో ప్రజలు తమ గ్రామానికి రహదారి లేక తారు రోడ్ల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూసే పరిస్థితి నెలకొంది. వర్షాలు కురిసినప్పుడు ఆ గుంతల్లో వర్షపు నీరు చేరి ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు. ఈ గుంతల రోడ్లపై ప్రయాణించేటప్పుడు పలుమార్లు రోడ్డు ప్రమాదాలు జరిగి ఆసుపత్రుల పాలవుతున్నారని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని గ్రామీణ రోడ్లపై దృష్టిసారించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



నూత్‌పల్లి నుంచి నడ్కుడకు వెళ్లే రోడ్డు ఇలా..



అన్నారం నుంచి సిర్పూర్ వెళ్లే రహదారి దుస్థితి ఇలా..

ఏళ్లు గడుస్తున్నా అదే పరిస్థితి..

: కానూరి రాజు, అన్నారం



అన్నారం నుంచి సిర్పూర్ వెళ్తున్న క్రమంలో తారురోడ్డుపై ఎన్నో గుంతలు పడి రహదారి ప్రమాదకరంగా మారింది. ఏళ్లు గడుస్తున్నా.. ప్రభుత్వాలు మారుతున్నా పరిస్థితుల్లో మార్పు మాత్రం రావడం లేదు. ఈ రోడ్లపై ప్రయాణించేటప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయి.


రోడ్లను అభివృద్ధి చేయాలి..

: మారంపల్లి గంగాధర్



ఏళ్ల తరబడి గ్రామాల్లో వెళ్లే రోడ్లు గుంతల మయంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. త్వరగా నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభించాలి. రోడ్లపై రాకపోకలు సాగించే ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ఉంటుంది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలి. రోడ్లను అభివృద్ధి చేయాలి.

'ఆంధ్రజ్యోతి' పరిశీలన



● ఈదుల వాగు ఇదే..



కన్కల్ ఈదుల వాగు వద్ద వర్షాకాలంలో ట్రాక్టర్‌ను అడ్డుపెట్టిన అధికారులు (ఫైల్)

కన్కల్ ఈదుల వాగు బ్రిడ్జికి మోక్షం కలిగేనా!?

» ఇబ్బందులు పడుతున్న మూడు గ్రామాల ప్రజలు » చినుకు పడితే చాలు రాకపోకలకు అంతరాయం » వరద ఉధృతి తగ్గే వరకూ నిలిచిపోతున్న వాహనాలు

తాడ్వాయి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాడ్వాయి కరిడిపల్లి ప్రధాన రహదారిపై నిత్యం వందల సంఖ్యలో వాహనాలు వెళుతుంటాయి. కన్కల్ గ్రామ శివారులోని ఈదుల వాగుకు చినుకు పడిందంటే చాలు ఉధృతి ఎక్కువగా వచ్చి వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోతాయి. వాగు ఇరుకుగా ఉండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశం కూడా ఉంది. వర్షాలు పడితే మాత్రం వాగు ఉధృతంగా ప్రవహిస్తే వేరే మార్గం గుండా వెళ్లడానికి కూడా వీలు లేని పరిస్థితి. గత కొన్ని సంవత్సరాల నుంచి జరుగుతున్నా.. పాలకులు, అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. వర్షాకాలంలో రాకపోకలకు చాలా ఇబ్బందిగా మారుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాగు ఉధృతంగా ప్రవహిస్తే అధికారులు ట్రాక్టర్లను అడ్డుపెట్టి అటు వెళ్లవద్దని సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం గమనార్హం. ఈ బ్రిడ్జి వేయడంతో మూడు గ్రామాల ప్రజలు ఎంతో ఉపయోగపడుతుందని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి బ్రిడ్జికి మోక్షం కలగాల చూడాలని కరాడ్‌పల్లి, కన్కల్, దేమికలాన్ గ్రామాల ప్రజలు అంటున్నారు.

వర్షాకాలంలో ఈదుల వాగు ఉధృతి అధికం..

:పులగం సాయిరెడ్డి, మాజీ సర్పంచ్, కన్కల్



వర్షాకాలంలో ఈదుల వాగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. అధికారులు త్వరలోనే గుర్తించి వాగును నిర్మించి ఇవ్వాలి. ప్రయాణీకులకు చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. ఈదుల వాగు బ్రిడ్జి పూర్తి అయితే మూడు గ్రామాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది.

ఉధృతంగా ప్రవహిస్తే ఇబ్బందులు..

:నల్లవెల్లి సాయిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కన్కల్



వాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు చాలా ఇబ్బంది అవుతుంది. ఎమ్మెల్యే మదన్‌మోహన్ దృష్టికి తీసుకువెళ్లి బ్రిడ్జి మంజూరయ్యేలా కృషి చేస్తాం.

బ్రిడ్జి కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం : సంగమేశ్వర్, డీఈ

బ్రిడ్జి లేకపోవడంతో మూడు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవం. ఈదుల వాగు బ్రిడ్జి కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదిక పంపాము. మంజూరు కాగానే త్వరలోనే పనులు ప్రారంభిస్తాం.

సదాశివనగర్ తహసీల్దార్ కార్యాలయంలో

వేధిస్తున్న సిబ్బంది కొరత

» ఏడాదిగా ప్రధాన పోస్టులు ఖాళీ
» పరిష్కారానికి నోచుకోని సమస్యలు

'ఆంధ్రజ్యోతి' ఫోకస్

సదాశివనగర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా సదాశివనగర్ తహసీల్దార్ కార్యాలయంలో ప్రధాన పోస్టులు ఖాళీగా ఉండడంతో మండల వాసులు ఇబ్బందులు పడుతున్నారు. సంవత్సర కాలం నుంచి డిప్యూటీ తహసీల్దార్ పోస్టుఖాళీగా ఉంది. ఎనిమిది నెలల క్రితం సీనియర్ అసిస్టెంట్ అనారోగ్యంతో చనిపోవడంతో ఆ పోస్టు కూడా ఖాళీ ఉండడంతో కార్యాలయానికి వస్తున్న ప్రజల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. తహసీల్దార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయడంతో సదాశివనగర్ మండలంలో అత్యధికంగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. దీంతో తహసీల్దార్.. ఇతర పనులతోపాటు రిజిస్ట్రేషన్‌లు నిర్వహించాలంటే తలకు మించిన భారంగా మారుతోంది. సర్టిఫికెట్ల జారీ మొదలుకొని ధరణి సమస్యలు, భూ సమస్యలు ఎంక్వయిరీలు కొనసాగే తహసీల్దార్ కార్యాలయంలోనే సిబ్బంది సక్రమంగా లేకపోతే ప్రజా సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని మండల ప్రజలు వాపోతున్నారు. ఇటీవల నయాబ్ తహసీల్దార్.. జిల్లా కలెక్టరేట్ నుంచి వచ్చి బాధ్యతలు తీసుకుని వారం రోజులు గడవకముందే తిరిగి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లడంతో చేసేదేమి లేక ఉన్నవారితోనే పనులు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ గంగాసాగర్ తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారించి ఖాళీగా పోస్టులపై దృష్టిసారించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని మండల వాసులు కోరుతున్నారు.



ఖాళీగా దర్శనమిస్తున్న నయబ్ తహసీల్దార్ కుర్చీ

విఠలేశ్వర ఆలయంలో కాకడ హారతి

బీర్కూర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసాన్ని పురస్కరించుకుని బీర్కూర్ మండల కేంద్రంలోని విఠలేశ్వర ఆలయంలో భక్తులు కాకడ హారతి పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయం మహిళలు పెద్ద ఎత్తున విఠలేశ్వర ఆలయానికి తరలివచ్చారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం మహిళలు ఆలయ సన్నిధిలో దీపాలు వెలిగించి స్వామి వారికి కాకడ హారతి ఇచ్చారు.



భక్తి

ఆలయంలో కాకడ హారతి నిర్వహిస్తున్న మహిళలు


ఫొటో న్యూస్



ఖలీల్‌వాడిలో రోడ్డుపైనే తోపుడు బండ్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు



రైల్వే స్టేషన్ రోడ్డు పైనే పార్కింగ్ చేస్తున్న వాహనాలు



తిలక్‌గార్డెన్ వద్ద ఫుట్‌పాత్‌పై వాహనాలు పెట్టిన వ్యాపారులు

మాయమవుతున్న ఫుట్‌పాత్‌లు!

నిజామాబాద్ నగరం మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌గా పరిణితి చెంది పదిహేనేళ్లు దాటినా.. పార్కింగ్ సమస్య తీరడం లేదు. గాంధీచౌక్ నుంచి రైల్వేస్టేషన్ వరకు నిత్యం రోడ్లన్నీ రద్దీగా ఉంటాయి. ప్రధాన వ్యాపారం అంతా ఇక్కడే జరుగుతోంది. అలాంటి ప్రాంతంలో కొందరు ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారం చేస్తున్నారు. ఫుట్‌పాత్ దాటి తోపుడు బండ్లను పెట్టడంతో పాదచారులు, రోడ్డుపై వెళ్లేవాహనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం ఏదో ఒకచోట ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. హాస్పిటళ్లకు నెలవైన ఖలీల్‌వాడిలో సైతం ఇవే సమస్యలు కనిపిస్తున్నాయి. ఫుట్‌పాత్‌లను ఆక్రమించి మెడికల్ నిర్వాహకులు కార్యకలాపాలు కొనసాగించడంతో రోగులకు ఇబ్బందిగా మారుతోంది. అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు సైతం వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి ఫుట్‌పాత్ ఆక్రమణదారుల ఆటకట్టించాలని ప్రజలు కోరుతున్నారు.

(- ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్)



ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

తాడ్వాయి: మండలంలోని నందివాడ గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయకపోవడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. మూగ జీవాలతోపాటు చిన్నారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని గ్రామస్థులు వాపోతున్నారు.



స్పందించండి

తనిఖీలు నిర్వహించిన నగర పాలక సంస్థ కమిషనర్



నగరంలో డ్రైనేజీని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

సుభాష్‌నగర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నగర పాలక సంస్థ కమీషనర్ దిలీప్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని జోన్-4, 5 పరిధిలో తనిఖీలు నిర్వహించారు. జోన్-4, 5 ప్రాంతాల్లోని పరిసరాలను పరిశీలించి సానిటేషన్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో చెత్త ఎక్కువగా ఉండటం చూసి ఎస్సైలకు చెత్త లేకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఎప్పటికప్పుడు చెత్తను తరలించాలని కోరారు. డ్రైనేజీని కూడా ఎప్పటికప్పుడు తీసివేయాలని నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడా లని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సానిటరి ఇన్స్‌పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మలేరియా, డెంగ్యూ ప్రభావిత వీధుల్లో అధికారి పర్యటన



ధర్పల్లిలో వీధులను పరిశీలిస్తున్న మలేరియా అధికారి

ధర్పల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో డెంగ్యూ, మలేరియా ప్రభావిత వీధుల్లో మంగళవారం జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలో పేరుకుపోయిన నీటి నిల్వలను, మురికి కాలువలను పరిశీలించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిలువ ఉంచకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. డెంగ్యూ సోకిన వారికి అన్ని వైద్య సదుపాయాలు ఆసుపత్రిలో ఉన్నట్లు ఆయన చెప్పారు. పరిసరాల పరిశుభ్రతతోనే డెంగ్యూ, మలేరియా నివారణ సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరవింద్, కమ్యూనిటీ ఆఫీసర్ రాజేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సూపర్‌వైజర్ భూలక్ష్మి, రమేష్, సుమలత, నిరీక్షణ, కళ్యాణి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సమస్యలపై పరిష్కార సదస్సు

ధర్పల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఈనెల 7న మండల కేంద్రంలోగల 33/11 సబ్‌స్టేషన్‌లో ఉదయం 10.30ల నుంచి 1గంట వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేసినట్లు డివిజనల్ ఇంజనీర్ డిచ్‌పల్లి శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. ఈ సదస్సుకు చైర్‌పర్సన్ నారాయణరావు, మెంబర్ రామకృష్ణ (టెక్నికల్), కిషన్‌రావు (ఫైనాన్స్), రాజాగౌడ్ (ఫోర్త్ మెంబర్) పాల్గొంటారని ఆయన చెప్పారు. ఇందులో ధర్పల్లి, డిచ్‌పల్లి, ఎల్లారెడ్డిపల్లి, ఇందల్వాయి, సిరికొండ, గడ్కోల్ సబ్‌స్టేషన్ పరిధిలోగల విద్యుత్ వినియోగదారులు తమ తమ పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఈ సదస్సులో వివరిస్తే అధికారులు పరిష్కార మార్గం చూపుతారని చెప్పారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గోదాంలను పరిశీలించిన సివిల్ సప్లై డీఎం

నిజామాబాద్ అర్బన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): జాన్కంపేట్ ఎఫ్ఆర్‌కె గన్నీ గోదాం, ఎల్ఎంఎస్ పాయింట్‌లను మంగళవారం జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ డీఎం అంబదాస్ రాజేశ్వర్ పరిశీలించారు. గోనె సంచుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పీపీసీలకు రవాణా చేయాలని ఆయన ఆదేశించారు. గోనె సంచుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గోదాంలో ఉన్న గోనె సంచులను ఇతర సంచులను పరిశీలించారు. అంతకుముందు శ్రద్ధానంద్ గంజ్‌లోని పీపీసీ సెంటర్‌ను తనిఖీ చేసి తగు జాగ్రత్తలు, సూచనలు చేశారు.

నగదు రహిత వైద్యాన్ని అందించాలి

నిజామాబాద్ అర్బన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రులలో పెన్షనర్లకు, ఉద్యోగులకు అనుమతించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా చౌక్‌లో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలని, పే రివిజన్ కమీషన్‌ను 40 శాతం ఫిట్‌మెంట్‌తో వెంటనే అమలు చేయాలన్నారు. లక్షలాది రూపాయల మెడికల్ బిల్లులు ఈ కుబేర్‌లో మూలుగుతున్నాయని సంవత్సరాల తరబడి ప్రభుత్వానికి, ప్రజలకు సేవలందించిన రిటైర్డ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వ వైఖరి మారాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్, ఈవీఎల్ నారాయణ, ప్రసాద్‌రావు, వీరయ్య, లక్ష్మీనారాయణ, బన్సీలాల్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జంపాల ప్రసాద్ 49వ వర్ధంతి సభ

నిజామాబాద్ అర్బన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): పిడిఎస్‌యు నిర్మాత కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ 49వ వర్ధంతి సభను మంగళవారం నగరంలోని కోటగల్లిలోగల గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జంపాల ప్రసాద్‌కు మౌనం పాటించి నివాళులర్పించారు. ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ గొర్రెపాటి మాధవరావు జంపాల ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. జంపాల ప్రసాద్ మరణించి నేటికి 49 సంవత్సరాలు గడుస్తున్న ఆయన ఆశయం అయిన అందరికి సమాన విద్య అందడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు పూర్వ రాష్ట్ర నాయకుడు పరుచూరి శ్రీధర్, భాస్కర్, రమేష్, అన్వేష్, మురళి, శివకుమార్, మల్లన్న, సాయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైద్య శాఖలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ అర్బన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి రాజశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ హెల్త్ మిషన్ కింద కాంట్రాక్టు పద్ధతిలో 13 మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్ల పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఆమె తెలి పారు. అర్హులైన వారు దరఖాస్తులను ఈనెల 6 నుంచి 9వ తేదీ వరకు జిల్లా నూతన కలెక్టరేట్‌లోని రూమ్ నెంబర్ 202లో గల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో అందజేయాలని ఆమె తెలిపారు. దరఖాస్తులను నిజామాబాద్.తెలంగాణ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని తపస్ ధర్మాగ్రహ దీక్ష

నిజామాబాద్ అర్బన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న డీఏ, అన్ని రకాల పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని, పీఆర్‌సీని అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్‌లో ధర్మాగ్రహ దీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో పరిష్కారం కాని సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం 11 నెలలుగా నాన్చివేత ధోరణిని అవలంభిస్తుందని జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శి బట్టు భద్రినాథ్‌లు అన్నారు. రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షకు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మద్దతు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు, పెండింగ్ బిల్లులు జీపీఎఫ్, ఐఎస్‌జీఎల్ఐ, సరెండర్, పీఆర్‌సీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, కీర్తి సుదర్శన్, వరప్రసాద్, రాఘవేందర్‌రావు, కిషన్‌రెడ్డి, మధుసూదన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి కుల గణన సర్వే

● రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

మోపాల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఇంటింటి కులగణన సర్వే ఇప్పటి వరకు ఏ ప్రభుత్వాలు చేపట్టలేదని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి కులగణన సర్వే దేశానికి ఆదర్శంగా నిలు స్తుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. మంగళవారం రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మోపాల్, నిజామాబాద్ రూరల్ మండలాలకు సంబంధించిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్‌లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి నుంచి చేపట్టబోయే కులగణన ఇంటింటి సర్వే అందరికి న్యాయం జరుగుతుందని అన్నారు. గతంలో పాలించిన ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని చేపట్టలేదని అన్నారు. మంచి కార్యక్రమం చేపడితే ప్రతిపక్షాలు విమర్శలు చేయడం తప్ప మరోకటి లేదని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల నుంచి ఐదు గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకాన్ని చేపట్టడంతో పాటు అనేక మందికి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. బీజేపీ ప్రభుత్వ రాష్ట్రాల్లో ఇటువంటి సంక్షేమ పథకాలు జరగడం లేదని మండిపడ్డారు. ఆడపిల్లలకు అండగా ఉండేందుకే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకా లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు శేఖర్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, భూమ్‌రెడ్డి, పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య, సాయరెడ్డి, సొసైటీ చైర్మన్‌లు మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, భోజన్న, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న పెద్దివెంకట్రాములు

సుభాష్‌నగర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, వెంకట్రాములు అన్నారు. జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా 6వ తేదీ నుంచి బీసీ కులగణనతో పాటు ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక చేపడుతున్నామని ప్రకటించింది. ఈ ప్రకటనను స్వాగతిస్తున్నామని తెలిపారు. శిథిలావస్థలో చేరుకున్న వాటి స్థలంలో ఇండ్లు కట్టుకోవడం కోసం ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. బీసీ కులాలను బీసీ కులగణనలో జనాభా ప్రతిపాదికన దామాషా పద్ధతిలో రానున్న స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు నిర్ణయించాలన్నారు. వ్యవసాయ కార్మికులకు 6 గ్యారంటీలలో భాగంగా కూలీబంధు సంవత్సరానికి 12వేలు ఇస్తామని చెప్పారు. ఇప్పటి వరకు మంత్రులు కానీ, ఎమ్మెల్యేలు కానీ ఆ పదాన్ని ఉచ్చరించడం లేదని అన్నారు. డ్వాక్రా గ్రూపులలో ఉన్న మహిళలు వ్యవసాయ కూలీలే అత్యధికంగా ఉన్నారని వడ్డీలేని రుణాలు ఇస్తామని చెప్పి ప్రస్తుతం ఆచరణలో జరగడం లేదన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లను పంచకపోతే సమరశీల పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

దుబాయిలో అదృశ్యమైన వ్యక్తిని రప్పించేందుకు చర్యలు తీసుకోవాలి



కోటపాటికి వినతిపత్రం అందజేస్తున్న సురేష్ కుటుంబసభ్యులు

ఆర్మూర్‌రూరల్, నవంబరు5(ఆంధ్రజ్యోతి): దుబాయిలో తప్పిపోయిన తమ వ్యక్తిని తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలం మోడెగావ్‌కు చెందిన బాధితుని కుటుంబసభ్యులు మంగళవారం ప్రవాస భారతీయుల హక్కులు, సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోటపాటి నర్సింహంనాయుడు విన్నవించారు. మోడెగావ్‌కు చెందిన సురేష్ కంపెనీ వీసాపై దుబా యిలో కార్పెంటర్ ఉద్యోగం చేయడానికి గత నెల 20న వెళ్లాడని, దుబాయి వెళ్ళిన రెండు రోజులకు అదృశ్యమయ్యాడని సురేష్ భార్య నీరజ తెలిపారు. తన భర్తను దుబాయి నుంచి స్వదేశానికి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. స్పందించి కోటపాటి దుబాయిలోని ఇండి యాన్ ఎంబాసీకి, ఎంఆర్‌డబ్ల్యుఎఫ్ కోఆర్డినేటర్ జంగం బాలకిషన్‌కు సమాచారం ఇచ్చారు. ఎంఆర్‌డబ్ల్యుఎఫ్ ప్రతినిధుల ద్వారా సురేష్ ఆచూకీ కనుగొని ఇండియాకు రప్పించే చర్యలు తీసుకుంటామని అన్నా రు. ఈ సందర్భంగా కోటపాటి నర్సింహం నాయుడు మాట్లాడుతూ గల్ఫ్‌దేశాలకు వెళ్లిన తెలంగాణ వాసులు రెండు రోజులకే తప్పి పోతున్న సంఘటనలు జరుగుతున్నాయన్నారు. స్వగ్రామంలో ఉన్న సమయంలో కల్లు దుకాణాలలో కల్లుతాగే అలవాటు ఉన్న వ్యక్తులే మతి తప్పి పోతున్నారన్నారు. గల్ఫ్ ఏజెంట్లను నియంత్రించాలని, కల్తీ కల్లు తాగే వారిని ఇతర దేశాలకు పంపించకుండా చర్యలు తీసు కోవాలన్నారు.

కార్మికులపై అధికారుల వేధింపులు ఆపాలి

సుభాష్‌నగర్, నవంబరు5(ఆంధ్రజ్యోతి):మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టాలని టీయుసీయుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట మంగళవారం టీయుసీయుఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో 13కార్పోరేషన్‌లో 128 మున్సిపాల్టీల్లో సుమారు 60వేల మంది కార్మికులు పనులు చేస్తున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఏపి ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు నెలకు 21వేయి ఇతర చార్జీలు 5వేలు మొత్తం కలిపి 26వేలు చెల్లిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో రాజేశ్వర్, గోవర్దన్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న డీఈవోకు వీడ్కోలు



డీఈవో దుర్గాప్రసాద్‌కు వీడ్కోలు చెబుతున్న టీఎస్‌యూటీఎఫ్

నిజామాబాద్ అర్బన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):జిల్లాలో సుదీర్ఘ కాలం పాటు విద్యాశాఖ అధికారిగా పనిచేసిన దుర్గాప్రసాద్‌కు పలువురు ఉపాధ్యాయ సంఘ నాయకులు మంగళవారం కలిసి వీడ్కోలు తెలిపారు. సుమారు నాల్గున్నర ఏళ్ల పాటు జిల్లాలో ఉపాధ్యాయ సంఘాలతో పాటు ఉపాధ్యాయులతో కలివిడిగా ఉంటూ అందరితో స్నేహ భావంగా మెదిలిన డీఈవో దుర్గాప్రసాద్ బదిలీపై వెళ్లడంపై ఉపాధ్యాయ సంఘ నాయకులు ఆయనను కలిసి వీడ్కోలు తెలిపారు. శాలువా, పుష్పగుచ్చం అందజేశారు. టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సత్యానంద్, రమేష్, సాయన్న, పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.మోహన్‌రెడ్డి, గంగోనె కిషన్, తదితరులు ఆయనకు వీడ్కోలు తెలిపారు.టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెనిగళ్ల సురేష్, సత్యనారాయణ, వాసుదేవరావు, శ్రీనివాస్‌రెడ్డి, దుర్గాప్రసాద్‌కు వీడ్కోలు పలికారు

దివ్యాంగుల భవనం మంజూరు చేయాలి

వేల్పూర్, నవంబరు5(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో దివ్యాంగుల భవనాన్ని మంజూరు చేయాలని మండల వికలాంగుల అధ్యక్షుడు ఇస్త్రారి రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. మండల గ్రామాల సర్వేలో భాగంగా మంగళవారం మండలంలోని లక్కోర, పచ్చలనడ్కుడ గ్రామాలలోదివ్యాంగుల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రమే ష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడుస్తున్నప్పటికీ వికలాంగులకు ఇచ్చిన హామీని నెరవేర్చడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పింఛన్ రూ.6వేలు, ప్రభుత్వ ఉద్యోగం కల్పి స్తామని చెప్పిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్ర మంలో వికలాంగుల కార్యవర్గ సభ్యులో మోతె రజాక్, మల్కన్న, శేఖర్, చందు, రవి, లింబాన్న, భరత్, రాజమల్లు, ఉన్నారు.



పచ్చలనడ్కుడలో వికలాంగుల సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

అజేయ సెంచరీతో జట్టును గెలిపించిన హర్షవర్దన్‌సింగ్

సుభాష్‌నగర్, నవంబరు5(ఆంధ్రజ్యోతి):అండర్-23 అంతర్‌జిల్లాల క్రికెట్ పోటీల్లో జిల్లా జట్టు విజయపరంపర కొనసాగుతుంది. రెండవ మ్యాచ్‌లో మెదక్ జట్టుపై రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింది. జట్టు విజయంలో హర్షవర్దన్‌సింగ్ కీలక పాత్రను పోషించాడు. మొదట బ్యాటింగ్‌కు దిగిన మెదక్ జట్టు 45.5ఓవర్లలో 234 స్కోర్ చేసి ఆల్‌ఔట్ అయింది. 234పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నిజామాబాద్ జిల్లా జట్టు 8 వికెట్లు కోల్పోయి 45ఓవర్లలో విజయం సాధించింది. హర్షవర్దన్‌సింగ్ అజేయంగా 95 పరుగుల్లోనే 114పరుగులు చేసి జట్టును గెలిపించాడు. ఇందులో 13ఫోర్లు, 2సిక్సులు ఉన్నాయి. జట్టు వెంట కోచ్ సురేష్, లలిత్ తదితరులు ఉన్నారు.

ప్రణాళిక ప్రకారం చదవండి : ఎంఈవో

మోపాల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):సమయపాలన, ప్రణాళిక బద్ధమైన చదువు పదవ తరగతి విద్యార్థులను విజయపథంలోకి నడిపిస్తాయని నిజామాబాద్ రూరల్ మండల విద్యాశాఖ అధికారి సేవ్లా అన్నారు. మంగళవారం సారంగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలుతీరు, పదవ తరగతి సాయంకాల ప్రత్యేక తరగతుల నిర్వహణ గురించి హెడ్‌మాస్టర్ లలిత, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థి జీవితంలో చాలా కీలకమైందని ఇక్కడ వచ్చిన ఫలితం జీవితంలోని ప్రతి పరీక్షలో ప్రతిఫలిస్తుందని వివరించారు. చదువును ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ చదువుకోవాలని తెలిపారు.టీవీ, ఫోన్‌కు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లలిత, ఉపాధ్యాయులు సత్యనారాయణ, రాధాకృష్ణ, గోపాల్, జావిద్, విద్యాసాగర్, గంగాధర్, దేవేందర్, లలితా, శ్రీలత, సుజాత, సీఆర్‌పి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

జైతాపూర్‌లో యువకుడి అదృశ్యం

ఎడపల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఎడపల్లి మండలంలోని జైతాపూర్ గ్రామానికి చెందిన యువకుడు అదృశ్యమైనట్లు ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామానికి చెందిన కంటె సత్య సాయి (19) డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడని సోమవారం సాయంత్రం ఇంట్లో నుండి బయటకు వెళ్ళిన ఆ యువకుడు మంగళవారం సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోయేసరికి అతని తండ్రి కంటె వెంకటేశ్వర్ రావు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ఫుట్‌పాత్‌లపై అక్రమ నిర్మాణాలను తొలగించాలి

● ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): నగరంలో ఫుట్‌పాత్‌లను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వాటిని వెంటనే తొలగించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కమిషనర్ దిలీప్‌కుమార్, ట్రాఫిక్ ఏసీపి నారాయణతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణకై కూరగాయలు అమ్ముకునే వీధి వర్తకులకు రైతు బజార్‌లలో స్టాల్స్ కేటాయించాలన్నారు. నగరంలో విచ్చలవిడిగా ఫుట్‌పాత్‌లపై నిర్మాణాలు, కబ్జాలు చేయడం వల్ల ట్రాఫిక్ నియంత్రణ జరగడం లేదన్నారు. తక్షణమే అక్రమ నిర్మాణాలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు. రోడ్లపై కూరగాయలు, తోపుడు బండ్లతో వ్యాపారాలు కొనసాగించడం వల్ల అత్యవసర సమయాల్లో అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు.వీధివ్యాపారులు చేసుకునే వారిని తక్షణమే రైతు బజార్‌లోకి మార్చాలని అన్నారు. నగరంలో పలుచోట్ల చెత్త వ్యర్థాలను సరిగ్గా తొలగించడం లేదన్నారు. మార్కెట్ వంటి పరిసరాల్లో కుప్పలు తెప్పలుగా చెత్త పేరుకుపోయి ఉండటం వల్ల డ్రైనేజీ వ్యర్థాలను పూర్తిగా తొలగించని కారణంగా ప్రజలు అనారోగ్య బారిన పడాల్సి వస్తుందన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా మున్సిపల్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వీరయ్య, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఖలీల్‌వాడి మెడికల్ షాప్‌లో భారీ చోరీ

● రూ.4లక్షల వరకు నగదు అపహరణ

ఖిల్లా, నవంబరు5(ఆంధ్రజ్యోతి):నగరంలోని ఒకటో టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఖలీల్‌వాడి ప్రాంతంలో గల మెడికల్ షాప్‌లో భారీ చోరీ జరిగింది. గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి షాప్‌కు వేసిన తాళం ధ్వంసం చేసి లోనికి చొరబడ్డారు. అందులో ఉన్న సుమారు రూ.4లక్షల నగదును అపహరించారు. పోలీసులు గుర్తు పట్టకుండా ఉండేందుకు షాప్‌లో గల సీసీ కెమారాలను సైతం ధ్వంసం చేసి వాటిని సైతం ఎత్తుకెళ్లారు. మంగళవారం ఉదయం షాప్ యజమాని దుకాణంకు చేరుకోగా దుకాణం వేసిన తాళం ధ్వంసమై ఉండడాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఒకటో టౌన్ ఎస్ఐ మొగలయ్య ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్‌టీమ్ ద్వారా దుండగులను గుర్తించేందుకు ప్రయత్నించారు. షాప్ యజమాని ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపారు.

క్రీడాకారులకు మోర్తాడ్‌లో శిక్షణ

మోర్తాడ్, నవంబరు5(ఆంధ్రజ్యోతి): మోర్తాడ్‌లో 70వ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు ఎంపికైన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మహిళ జట్టుకు శిక్షణ శిబిరం ఈనెల 8నుంచి శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఈనెల 8 నుంచి 11 తేదీ వరకు హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి పురుషుల, మహిళల బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళ జట్టుకు మోర్తాడ్ జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ పాఠశాలలో శిక్షణ శిబిరం ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్, జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవి, రాజ్‌కుమార్, రవీందర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్య బలోపేతానికి కృషి చేయాలి

వేల్పూర్, నవంబరు5(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాల్లో విద్య బలోపేతానికి ఉపాధ్యా యులు కృషి చేయాలని తహసీల్దార్ సంతోష్ అన్నారు. మంగళవారం వేల్పూర్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్ళిన ఎంఈవో వనజారెడ్డికి ప్రస్తుత ఎంఈవో రేణుక ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయు ఇతర సంఘాల ఉపాధ్యా యులు, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు వనజారెడ్డిని శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీడీవో బాలకిషన్, తహసీల్దార్ సంతోష్‌లు హాజరై మాట్లాడారు. ప్రభుత్వ విద్య బలోపేతం వల్లనే సామాజిక న్యాయం అందుతుందని వారన్నారు. గత ఆరేళ్ళుగా ఉపాధ్యాయులకు సూచనలు, సలహాలు ఇస్తూ అండగ నిలుస్తూ మండల విద్యాభివృద్ధికి వనజారెడ్డి పాటుపడారని కొని యాడారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు రాజన్న, మల్లేశ్వరి, యుటీఎఫ్ జిల్లా కోశాధికారి మల్లేష్, పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు దేవనందం, నర్సింహరావు, పీఆర్‌టీయు స్టేట్ అసో సియేట్ అధ్యక్షుడు హరిచరణ్, కాంతయ్య, విజయ్ కుమార్, రాజేందర్‌గౌడ్, నంబి శ్రీనివాస్, మండలం లోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లింగన్న, నారాయణ, గణేష్, రమేష్, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అక్షరాన్ని ఆయుధంగా మలిచిన దాశరథి

సిరికొండ నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) తెలంగాణ సాయుద రైతాంగ పోరాటంలో అక్షరాన్ని ఆయుదంగా మలిచి నిజాం నిరంకుశ పాలనై దిక్కార స్వరం వినిపించిన ఉద్యమవైతాళి కుడు దాశరథి రంగచారి అని నర్సయ్య ఆయన సేవలను కొనియడారు. దాశరథి 17 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దాశరథి రంగాచారి పోరాట తెగువను ఆదర్శంగా తీసుకోవాలని నర్సయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల పాల్గొన్నారు.

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.95	రూ.230	రూ. 250
వెన్‌కాబ్(కిలో)	రూ.100	రూ.235	రూ. 255



బంగారం ధరలు



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.81300	రూ.74800	రూ.1000

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1: బూల్ బులియా-3 (హిందీ) (9.35, 4.10)
: సింగం అగేన్ (హిందీ) (1.00, 7.35, 10.45)
స్క్రీన్-2 : లక్కీ భాస్కర్ (10.00, 1.15, 4.30, 7.45, 11.00)
స్క్రీన్-3 : సింగం అగేన్ (హిందీ) (9.25)
: క (12.35, 7.15)
: భగీరా (3.50)
: బూల్ బులియా-3 (హిందీ) (10.30)
స్క్రీన్-4 : అమరన్ (9.50, 1.20, 7.25, 10.55)
: వేనం (ఇంగ్లీష్) (4.50)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : లక్కీ భాస్కర్ (10.40, 1.35, 7.30, 10.30)
: క (4.35)
స్క్రీన్-3 : అమరన్ (10.10, 1.20, 4.30, 7.35)
: క (10.40)



దేవి : లక్కీ భాస్కర్ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : అమరన్ (11.15, 6.15)
: సింగం అగేన్ (హిందీ) (2.15, 9.15)
విజయ్ : క (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్ : దేవర (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్